Singers: Malavika, Vijaya Lakshmi, Ranjith, Hema Chandra Music Director: Manisharma

---

ఐదురోజుల పెళ్లి అమ్మంటి పెళ్లి.. తొలిచూపులే లేని తెలుగింటి పెళ్లి..
వరుడు కోరిన పెళ్లి రామయ్య పెళ్లి.. వధువు ఎవరో కాదు సీతమ్మ తల్లి..
ఆకాశ పందిళ్ళు భూలోక సందళ్ళు శ్రీరస్తు పెళ్ళిళ్ళు శుభమస్తు నూరేళ్ళు

తుమ్మెదలాడే గుమ్మాల జడలో హంసలు ఊడే అమ్మల నడలో
నగలకు కందే మగువల మెడలో పడుచు కల్లకే గుండెల దడలో
పారాణమ్మ కోవెల ముందు పసుపు లాటతో ధ్వజారోహణం
కల్యాణానికి అంకురార్పణం పడతులు కట్టే పచ్చతోరణం

ఇద్దరింతుల చేయి సుందరుడే హాయి తలకు పోసే చేయి తలుపులొక్కవే
నలుగుపెట్టిన కొద్దీ అలిగింది వయసు వయసు అలిగిన కొద్దీ వెలిగింది మనసు

మగపెళ్లి వారట నీమాని వారట పెళ్లికి తరలి వస్తున్నారట
కాఫీలు ఎరుగారట ఉప్మాలులు ఎరుగారట వీరికి సద్దన్నమే ఘనమౌ వీరి గొప్పలు చెప్ప తరమా
బ్యాండ్ మేళం అడుగాగారట డోలు సన్నాయి ఎరుగారట వీరికి భోగ మేలం ఘనమౌ
వీరి గొప్పలు చెప్పా తరమా మగపెళ్లి వారట నీమాని వారట పెళ్లికి తరలి వస్తున్నారట

ఇమ్మని కట్నం కోరి మేం అడగలేదు ఇప్పటికైనా ఎఫ్ ఏ బి ఏ చెప్పించండి
చెన్నపట్నం స్టాండ్ అద్దం కావాల్మాకు దానికి తగిన పందిరి మంచం ఇప్పించండి
పానుపూరు కండ్ల జోడు కావాల్మాకు దానికి తగిన రిస్ట్ వాచ్ ఇప్పించండి
ఇమ్మని కట్నం కోరి మేం అడగలేదు ఇప్పటికైనా ఎఫ్ ఏ బి ఏ చెప్పించండి

అది లబ్బో దిబ్బో గబ్బో జబ్బో మ్యారేజి లవ్వు మ్యారేజి అది హనీమూన్ అవ్వంగానే డ్యామేజి
ఎవరికి వారే యమునా తీరే ప్యాకేజి తోక పీకేజి అది అటో ఇటో అయ్యిదంటే దారేదీ కృష్ణ బ్యారేజీ

www.telugulyrics.org

---

ఆకాశ పందిళ్ళు భూలోక సందళ్ళు శ్రీరస్తు పెళ్ళిళ్ళు శుభమస్తు నూరేళ్ళు
ఐదురోజుల పెళ్లి అమ్మంటి పెళ్లి.. తొలిచూపులే లేని తెలుగింటి పెళ్లి..
వరుడు కోరిన పెళ్లి రామయ్య పెళ్లి.. వధువు ఎవరో కాదు సీతమ్మ తల్లి..

చేదు కాదోయి తమలాకు ముక్క అందులో వెయ్యి సిరిపోగ సెక్క
సున్నమేసావో నీ నోరు పొక్క పక్కు మంటాది మాఇంటి సుక్క
పచ్చకర్పూర తాంబూల మిచ్చాక ఎక్కవచ్చోయి కోమల్లె పక్క
పంచుకోవచ్చు మావాల సుక్క పండుకోవచ్చు సై అంటే చుక్క
తెల్లవారాక నీబుగ్గ సుక్క గుమ్మ కెరకాల గురుతైన లక్క
కడిగిననా పోదు ఈ బంధమల్లోడో నిండు నూరేల్లదీ జంట లక్క
నిన్ను దీవించన ఆడబిడ్డ నూరు దివిసీమలో నందిగెడ్డ
ఆడ పంతుల్ల లక్షింతలడ్డ మంచి శకునాల మీ ఇంటసెడ్డ మమ్ము కనిపెట్టు మా రాసబిడ్డ

తట్టలో కూర్చుండ బెట్టిన వదువునా.. గుమ్మడి పువ్వు లో కులికెనొకటి
అది మంచు ముత్యమా మన వధువు రత్నమా..



www.telugulyrics.org